విలేకరులు కావలెను

తెలంగాణ వాణి

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127


# తెలంగాణ వాణి


తెలుగు దినపత్రిక






సంపుటి: 16 | సంచిక : 78 | ఆదివారం 12. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి చేస్తాం : ట్రస్ట్ బోర్డు చైర్మన్

- యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎం.సత్యనారాయణ రెడ్డి
- యాదగిరిగుట్టను దేశంలోనే ఆదర్శ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దడం తమ ప్రధాన లక్ష్యం
- టీటీడీలో అమలవుతున్న భక్తి సేవా విధానాలను అధ్యయనం చేసి, యాదగిరిగుట్టలో అమలు చేయడానికి చర్యలు
- ముఖ్యమంత్రి ఆమోదించిన బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయం,
- సుమారు 250 నుంచి 300 మంది భక్తులు బస చేసే సూట్లు, డబుల్, సింగిల్ రూములు,
- పుష్కరిణిలో నీటి కొరత, కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధ్యయనం
- టెంపుల్ సిటీ ప్రాజెక్టు, దాతల విధానం పై సమీక్షించి తగిన నిర్ణయాలు తీసుకుంటాం
- ఆర్టీసీ బస్సు సౌకర్యాల పై ప్రత్యేక సర్వే నిర్వహించి అవసరమైన సర్వీసులు
- భవిష్యత్తులో స్వాగత తోరణం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.
- యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డుకు స్వయంప్రతిపత్తి లభించిన నేపథ్యంలో ఇక పై చాలా నిర్ణయాలు





## ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు
- వాంకిడిలోని కోమటిగూడ గ్రామాల్లో రూ.20 లక్షల చొప్పున నిర్మించిన గ్రామ పంచాయతీ ప్రారంభం
- ప్రజలకు అవసరమైన సేవలను పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించాలి



## రంగారెడ్డి జిల్లాలో ఆరుగురి దారుణ హత్య

- రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరుగురు దారుణ హత్య
- దైవాలగూడలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన

## రాజకీయాలు కాదు నాకు ప్రజలే ముఖ్యం..

- మూసీ ప్రక్షాళన మూసీ పునరుజ్జీవంకు ఎవరం వ్యతిరేకులం కాదు
- విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్స్ ఇవ్వడానికే నిధులు లేవు
- తెలంగాణా రాష్ట్రీయ లోక్ దళ్ రౌండ్ టేబుల్ సమావేశం




## ప్రధాని మోదీ 'ప్రెస్ మీట్' ఎందుకు పెట్టరు?

- ప్రస్తుతం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న నరేంద్ర మోదీ
- న్యూజిలాండ్‌కు చెందిన ఓ జర్నలిస్టు భారత దౌత్యవేత్తలను ప్రశ్నించడం మరోసారి చర్చనీయాంశం



# పారుతున్న నీళ్లను ఎత్తిపోస్తే బ్యారేజీలు ఎందుకు?



- కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలు చెబుతున్నారు
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఈ 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ స్పష్టంగా చెప్పింది
- బీఆర్ఎస్ చెబుతున్నట్లు కళ్లముందు నీళ్లు పారుతున్నంత మాత్రాన ఎత్తిపోసే అవకాశం ఉంటే బ్యారేజీలు కట్టే అవసరం ఏముంది
- బ్యారేజీలు కడ్డటం అంటేనే పారుతున్న నీళ్లను నిలిపి వాటిని ఎత్తిపోయాల్సి ఉంటుంది
- కన్నెపల్లి దగ్గర ఎత్తిపోతలకు అవకాశమే లేదని 93.5 మీటర్ల ఎత్తులో నీరు నిలిపితేనే ఎత్తిపోతల సాధ్యం
- కాళేశ్వరం విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలతో రాజేందర్ తన గౌరవం కోల్పోయారన్నారు.
- హరీశ్ రావు సూచనలతో ఈటల రాజేందర్ మాట్లాడారని కాళేశ్వరంపై రాజేందర్ అవాస్తవాలు చెబుతున్నారు.
- మేడిగడ్డలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని ప్లానింగ్..

హైదరాబాద్ తెలంగాణ వాణి)

కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలు చెబుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఈ 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ స్పష్టంగా చెప్పిం దన్నా రు. ఇవాళ హైదరాబాద్?లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ చెబుతున్నట్లు కళ్లముందు నీళ్లు పారుతున్నంత మాత్రాన ఎత్తిపోసే అవకాశం ఉంటే బ్యారేజీలు కట్టే అవసరం ఏముందని ప్రశ్నించారు. బ్యారేజీలు కడ్డటం అంటేనే పారుతున్న నీళ్లను నిలిపి వాటిని ఎత్తిపోయాల్సి ఉంటుందన్నారు. కన్నెపల్లి దగ్గర ఎత్తిపోతలకు అవకాశమే లేదని 93.5 మీటర్ల ఎత్తులో నీరు నిలిపితేనే ఎత్తిపోతల సాధ్యం అవుతుందన్నారు. ఈటల రాజైందర్ అంటే మాకు గౌరవమే కానీ కాళేశ్వరం విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలతో రాజేందర్ తన గౌరవం కోల్పోయారన్నారు. హరీశ్ రావు సూచనలతో ఈటల రాజేందర్ మాట్లాడారని కాళేశ్వరంపై రాజేందర్ అవాస్తవాలు చెప్పారన్నారు. బీఆర్ఎస్ నేతల వాదననే బీజేపీ ఎంపీ ఈటల వినిపించారన్నారు. 11 నెలల్లోనే లోపాలు ఉన్నట్లు గత ప్రభుత్వంలో ఈఈ రమణారెడ్డి లేఖ రాశాని రేవంత్ రెడ్డి చెప్పారు.

## వియత్నాం బోటు ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి



వియాత్నంలో భారతీయులు ఉన్న పడవ మునక ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మరణించారన్న సమాచారంపై ముఖ్యమంత్రి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తీసుకోవాలని, ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు.

## తెలంగాణలో రైతు డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

తెలంగాణలో రైతు డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు టీజీఆర్‌పీడీసీఎల్ కు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) లైసెన్స్ జారీ చేసింది. దీంతో నాలుగు నెలల్లో దీనికి సంబంధించిన కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అయితే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ను మాత్రం కొనసాగించనున్నారు. మోటార్లకు మీటర్లు ఉండవని ఈఆర్సీ తేల్చి చెప్పింది. ఇదిలా ఉంటే రాష్ట్రంలో వ్యవసాయ, ఎత్తిపోతల, ప్రభుత్వ నీటి సరఫరా పథకాలకు నిరంతరం విద్యుత్ అందించేందుకు రైతు డిస్కం ఏర్పాటు చేశారు. దీని ఏర్పాటుతో ప్రస్తుతం ఉన్న ఉత్తర, దక్షిణ డిస్కంల నుండి వ్యవసాయ, మిషన్ భగీరథ కనెక్షన్లను తొలగించి రైతు డిస్కంకు బదిలీ చేస్తారు.



## పోలీసు, ప్రభుత్వ నిర్లక్ష్యం వైఫల్యంతోనే ఆరుగురు ప్రాణాలు బలి

- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు
- రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించారు
- రేవంత్ రెడ్డి తక్షణమే తన ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవులకు రాజీనామా చేయాలి



## రేవంత్ రెడ్డికి శీల పరీక్ష చేయాలి

- సంబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- మేడిగడ్డతో పని లేకుండానే నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు..
- ఇది కాలం తెచ్చిన కరువు కాదు..
- హరీష్‌రావు కేసీఆర్ తయారు చేసిన సైనికుడు
- రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు 117 అసెంబ్లీ స్థానాలు కాదు కదా.. కనీసం 7 సీట్లు కూడా రావు




## హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు

- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్
- హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047..
- యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే..
- మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోంది
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నాము
- దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు
- 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయి
- తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు



హైదరాబాద్ తెలంగాణ వాణి)

తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ,300 రైల్వే స్టేషన్ల చేపట్టామని వివరించారు.

## మార్చి 2027 నాటికి భూ రీ-సర్వే పూర్తి..

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు
- ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ చేయాలి
- రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలు
- 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం
- శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి
- పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిస్కారం



హైదరాబాద్ తెలంగాణ వాణి)

తెలంగాణలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్ర వ్యాప్తంగా భూ రీ సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ, అంశాలపై మంత్రి శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చారు.

# సంపాదకీయం

## రాజకీయ ప్రత్యర్థులుగా ఆడపడుచులు

సాధారణంగా రాజకీయ పార్టీలు వేర్వేరు మార్గాల్లో వెళ్తుంటాయి. సిద్ధాంతాలతో పాటు భావజాలం వేరువేరుగా ఉంటుంది. అంతిమంగా ప్రజలకు మేలు చేయడమే కానీ.. వెళ్లే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన విపక్షాలుగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు ఒకే సారూప్యతతో ముందుకు వెళ్లడం విశేషం. చాలా అంశాల్లో ఆ రెండు పార్టీలు ఒకే విధానంతో ముందుకు వెళ్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒకే రకమైన వ్యవహార శైలి.. ఒకే రకమైన భావజాలం రెండు పార్టీల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. అలా జరుగుతుందా కేసీఆర్, జగన్ నేతలూ మూడో ఫ్రంట్ కడతారా. దేశ రాజకీయాల్లో కీలకమైన మలుపు తిప్పుతారా ఇవన్నీ ప్రశ్నలే. ఇంకా చెప్పాలి అంటే ఊహాగానాలే కూడా. ఎందుకంటే ఈ ఇద్దరూ రాజకీయంగా మంచి స్నేహితులు అని ప్రచారంలో ఉన్నా ప్రస్తుతం ఇద్దరి రాజకీయాలూ కొంత ప్రతికూల వాతావరణంలో సాగుతున్నాయి. ఇద్దరూ మాజీ సీఎంలు అయ్యారు. ఇద్దరూ విపక్షంలోకి వచ్చేసారు. రెండు చోట్లా బలమైన ముఖ్యమంత్రులతో పోరాటం చేయాల్సి వస్తోంది. దానికి తోడు ఇద్దరి రాజకీయ ప్రత్యర్థులు వేరుగా ఉన్నారు. ఏపీలో టీడీపీతో జగన్ ఫైట్ చేస్తున్నారు. అవతల కాంగ్రెస్ తో కేసీఆర్ రాజకీయ యుద్ధం చేస్తున్నారు. అంతే కాదు జగన్ బీజేపీ పట్ల సాఫ్ట్ కార్నర్ తో ఉంటున్నారు. కేసీఆర్ కి తెలంగాణాలో బీజేపీ కూడా ఒక రాజకీయ ప్రత్యర్థి గానే ఉంది అన్నది రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు ఇదిలా ఉంటే కేంద్రంలోని బీజేపీ నాయకత్వం లో నడిచే ఎన్డీయే ప్రభుత్వం ఏ బిల్లు ప్రవేశపెట్టినా జగన్ పార్టీ వైసీపీ మద్దతు ఇస్తోంది. తాజాగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది అంతా కూడా తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని గగ్గోలు పెడుతున్న వేళ జగన్ మద్దతు ఇచ్చారు. అక్కడితో ఆగకుండా ఆయన జాతీయ స్థాయిలో విపక్షాల తీరుని గట్టిగా విమర్శించారు. బీజేపీకి మద్దతుగా మాట్లాడారు. ఇదే మరింతగా న్యూట్రల్ రాజకీయ వర్గాలకు సైతం ఆగ్రహం కలిగేలా చేసింది అని అంటున్నారు. జగన్ బీజేపీకి సరెండర్ అయిపోయారు. అంటూ కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి విమర్శలు వచ్చిపడ్డాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కి అత్యంత సన్నిహితుడు జగన్ వైసీపీని పెట్టిన తొలి నాళ్ళలో ఆయనతో కలిసి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు గోనే ప్రకాశరావు అయితే జగన్ తీరుని పూర్తిగా తప్పుపట్టారు. జగన్ ఉంటే ఎన్డీయేలో ఉండాలి లేకపోతే ఇండియా కూటమిలో ఉండాలి. అటూ ఇటూ కాకుండా ఏమిటీ రాజకీయ వైఖరి అంటూ గోనె దుయ్యబెట్టారు. కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వడం ఇష్టం లేకపోతే కేసీఆర్ తో కలసి జగన్ మూడో ఫ్రంట్ ఏర్పాటు చేసుకోవచ్చు కదా అని కీలక సలహా కూడా ఇచ్చారు. మీ ఇద్దరూ మిత్రులే కదా అని కూడా అన్నారు. ఈ విధంగా బయట ఉంటూ ఎన్డీయేకు మద్దతు ఇవ్వడమేంటని ఎకసెక్కమాడారు. స్టూడెంట్స్పై వేధింపుల ఆరోపణలు నిజమేగోనె ప్రకాశరావు ఇచ్చిన సలహా బాగానే ఉన్నా అది కుదిరే పనేనా అని అంటున్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నపుడు బీఆర్ఎస్ పేరుతో ప్రయోగాలు చేసిందే మూడో ఫ్రంట్ కోసం. కానీ అసలుకే ఎసరు వచ్చింది.. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఎప్పుడు ఫామ్ హౌస్ కే పరిమితం అవుతున్నారు. ఆయన ప్రజల్లోకి వచ్చింది చాలా తక్కువ. అలాగని అసెంబ్లీకి వెళ్ళరు. టైగర్ కు టైం వచ్చింది అంటూ పార్టీ శ్రేణులు గర్వంగా చెబుతుంటాయి. కానీ ఆయన ప్రజల్లోకి వచ్చింది. లేదు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి తీరు సైతం అలానే ఉంటుంది. ఆయన ప్యాలెస్ ల చుట్టూ తిరుగుతుంటారు. వారంలో నాలుగు రోజులపాటు బెంగళూరు ఎలహంక ప్యాలెస్ లో ఉంటారు. మూడు రోజులు తాడేపల్లి ప్యాలెస్ లో గడుపుతారు. ఇప్పుడు హైదరాబాద్ ప్యాలెస్ కి వెళ్తానంటున్నారు. ఈయన సైతం అసెంబ్లీకి హాజరు కావడం లేదు. ప్రజల మధ్యకు వచ్చే సాహసం చేయడం లేదు. అయినా సరే వచ్చే ఎన్నికల్లో తమదే అధికారం అని ఈ ఇద్దరు నేతలు చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం విషయంలో సైతం వీరు సానుకూలంగానే ఉంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అయితే కెసిఆర్ ప్రధాని నరేంద్ర మోడీని టార్గెట్ చేసుకుంటూ మాట్లాడేవారు. వ్యక్తిగత విమర్శలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ కేంద్రానికి చిన్న విమర్శ కూడా చేయడం లేదు జగన్మోహన్ రెడ్డి తీరు గురించి చెప్పనవసరం లేదు. విమర్శలు చేయలేదు సరి కదా.. తిరిగి వ్యతిరేక కూటమికి మద్దతు తెలుపుతున్నారు. అప్పట్లో ప్రత్యేక హోదా విషయంలో చిన్నపాటి విమర్శలు కూడా చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. రెండు పార్టీలకు ఆడపడుచుల బెడద తప్పడం లేదు. ఏపీలో సోదరుడు జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు షర్మిల. రాజకీయ ప్రత్యర్థులుగా మారిపోయారు. తెలంగాణలో సోదరుడు కేటీఆర్ తో పాటు తండ్రిని వ్యతిరేకిస్తున్నారు కవిత. ఘాటైన విమర్శలు చేస్తూ సొంత పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేసుకుంటున్నారు కవిత. అయితే ఈ ఇద్దరు ఆడబిడ్డలకు సోదరుల కాలకేయ సోషల్ మీడియా సైన్యం చుక్కలు చూపిస్తోంది. మరోవైపు ఏపీలో జగన్మోహన్ రెడ్డి, తెలంగాణలో కేటీఆర్ పాదయాత్రలకు సిద్ధపడుతున్నారు. వారికి పోటీగా చెల్లెలు సైతం పాదయాత్ర దిశగా ఆలోచనలు చేస్తున్నారట. మరోవైపు జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తే ఎలివేషన్లు మామూలుగా ఉండవు, చిన్నపిల్లల సీన్ క్రియేట్ చేస్తారు. జగన్ మామయ్య అంటూ గుక్క తిప్పి ఏడుస్తారు. అయితే ఈ ఎలివేషన్లు వెనుక ఐప్యాక్ హస్తం ఉంటుంది. అటువంటిదే ఇటీవల తెలంగాణలో కెసిఆర్ కూడా చేసి చూపించారు. జగిత్యాల సభకు వెళ్తున్న క్రమంలో ఓ తండ్రి చెంతనే ఉన్న పిల్లకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చి ఆశ్చర్యపరిచారు. అదంతా ఎలివేషన్లలో భాగమేనని తెలుస్తోంది. ఇలా ఆ రెండు పార్టీల భావసారుప్యత ప్రతి దాంట్లోనూ కనిపిస్తోంది. ఇప్పుడు తెలంగాణాలో అధికారం దక్కించుకోవడమే కేసీఆర్ ప్రధాన లక్ష్యం. జగన్ విషయం చూస్తే ఆయన ఏపీ గడప దాటి బయట రాజకీయాలు చేసేందుకు అసలు ఇష్టపడరు. కేవలం ఆంధ్రాకే పరిమితం అవుతూ వస్తున్నారు. పైగా బీజేపీ పట్ల సానుకూలంగా ఉంటూ వస్తున్నారు. దానికి కారణం ఎవరికీ తెలియదు కానీ కాంగ్రెస్ వ్యతిరేకత అని అంటున్నారు. ఇక 2029 లో దేశంలో రెండే కూటములు పోటీ పడే సీన్ ఉంది. అవి ఎన్డీయే ఇండియా కూటములు. జగన్ కి ఇండియా కూటమి బహు దూరం. అందులో కాంగ్రెస్ ఉంది కాబట్టి చేరే ప్రసక్తి లేదు. అలాగని ఎన్డీయేలో చేరాలీ అంటే అందులో ఇప్పటికే చంద్రబాబు పవన్ ఉ న్నారు. పైగా తనకు ఉన్న మైనారిటీ ఓట్లు పోతాయని జగన్ బాహాటంగా పొత్తు పెట్టుకోరు. అలాగని బీజేపీకి కాంగ్రెస్ కి సమ దూరం పాటించేది కూడా లేదని అంటున్నారు. మొత్తం మీద జాతీయ స్థాయిలో వైసీపీది ఒక నిలకడ లేని రాజకీయం అని ప్రత్యర్థులు విమర్శిస్తున్నా వైసీపీ అధినాయకత్వం మాత్రం తన రూటే సెపరేట్ అంటోంది. సో మూడో ఫ్రంట్ ముచ్చట అయితే జగన్ కేసీఆర్ లు చేసేది ఉండదనే అంటున్నారు. ఒకవేళ బీజేపీ ఓటమి చెంది కేంద్ర రాజకీయాల్లో మూడవ కూటమిగా ఎవరైనా ముందుకు వస్తే అందులో వైసీపీ కీలకంగా వ్యవహరించవచ్చు అని అంటున్నారు. అలాంటి కూటమికి కేసీఆర్ మద్దతు కూడా ఉండే చాన్స్ ఉందని అంటున్నారు.

## నేడు 'సింగరేణి భరోసా' యాత్ర

### పాల్గొనున్న మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**కొత్తగూడెం, జూలై 11 (తెలంగాణ వాణి)**
సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం లక్ష్యంగా నేడు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'సింగరేణి భరోసా' యాత్రను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యాత్రలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు.సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, తాటిచెర్ల బొగ్గు గనుల కేటాయింపు ద్వారా ప్రభుత్వ రంగ సంస్థను బలోపేతం చేసే చర్యలు చేపట్టిందన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి కేంద్రం నిరంతరం అండగా ఉంటోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'సింగరేణి భరోసా' యాత్రను విజయవంతం చేయాలని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి భూక్య రవి నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్.కె రెహమతుల్లా, జిల్లా మీడియా కన్వీనర్ రామారావు,ఆత్మ నిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ గొడుగు శ్రీధర్ యాదవ్, లక్ష్మీదేవిపల్లి,చుంచుపల్లి మండల అధ్యక్షులు నవీన్,బలగం శ్రీధర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్:జులై 11 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శనివా రం కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డు లు,కేసుల నిర్వహణ,బాధి తులకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడిన పోలీస్ కమిషనర్, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర,నాణ్యమైన సేవలు అందిస్తూ,సానుభూతితో వ్యవహరించాలని ఆదేశిం చారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించిన ఆయన,వాటి ఆలస్యానికి గల కారణాలను తెలుసుకుని,దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న



కేసులను ప్రాధాన్యత ఆధారంగా త్వరితగతిన పూర్తి చేయా లని ఆదేశించారు.కేసుల దర్యాప్తును నాణ్యతతో నిర్వహించి, నిందితులకు చట్టప్రకారం శిక్షలు పడేలా పకడ్బందీగా విచారణ చేపట్టాలని సూచించారు. అలాగే,మహిళా బాధితులకు భూమిక ద్వారా అందిస్తున్న కౌన్సిలింగ్ సేవలపై ఆరా తీసిన పోలీస్ కమిషనర్, బాధితుల సమస్యలను సున్నితంగా పరిష్కరించే దిశగా కౌన్సిలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించా లని సూచించారు. ఈ తనిఖీలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పుల్లయ్యతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్,నోట్ పుస్తకాల పంపిణీ

**కొల్చారం, జులై 11(తెలంగాణ వాణి)**
మెదక్ జిల్లా కొల్చారం మండలం సీతారాం తండా గ్రామంలో పాఠశాల విద్యార్థు లకు స్కూల్ బ్యాగ్ లు,నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ ముఖ్య సలహాదారుడు ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి,గీతం విశ్వ విద్యాలయం మాట్లాడుతూ యూత్ ఫర్ సేవ్ అనేది యువతలో సేవా భావాన్ని పెంపొందించి,సమాజాభివృ ద్ధికి వారిని భాగస్వాములుగా చేసే స్వచ్ఛంద సేవా సంస్థ అని ఇది 2007లో స్థాపించ బడిందని. విద్య,ఆరోగ్యం గామీణాభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ, ఉపాధి,యువజన నాయకత్వ వికాసం వంటి అనేక రంగాలలో సేవలు అందిస్తోందని అన్నారు. స్వచ్ఛంద సేవకులను సమాజ అవసరాలకు అనుసంధానం చేసి,సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తుంది. పాఠశాలల అభివృద్ధి,విద్యా ర్థులకు మార్గదర్శకత్వం, మొక్కల నాటడం,పరిశుభ్రత కార్యక్రమాలు,



నైపుణ్యాభి వృద్ధి శిక్షణలు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోం ది.సమాజ పట్ల బాధ్యత, కరుణ, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలను యువతలో పెంపొందించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ప్రతి పౌరుడు సమాజ అభివృద్ధికి తన వంతు బాధ్యతను నిర్వ ర్తించాలనే భావనను ఈ సంస్థ ప్రోత్సహిస్తుంది.సేవ ద్వారా వ్యక్తిత్వ వికాసంతో పాటు సమాజంలో సానుకూల మార్పును తీసుకురావడమే యూత్ ఫర్ సేవ యొక్క ప్రధాన ధ్యేయం అని తెలియ జేశారు.బ్యాగుల పంపిణీ కమల్ సురేష్ ప్రత్యేక చొరవ తో చేయడం జరిగిందని తెలుపుతూ రానున్న రోజుల్లో యూత్ ఫర్ సేవా తరపున మరిన్ని సహాయ కార్యక్రమా లు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఆల్ ఇండియా స్టేట్ యూని వర్సిటీ స్ కో కన్వీనర్ కమల్ సురేష్ సర్పంచ్ కంలీ మోహన్,పాఠశాల ప్రధానో పాధ్యాయులు యాదగిరి యూత్ ఫర్ సేవ కార్యకర్తలు తేజ,విశాల్ మరియు గ్రామ పెద్దలు కేతావత్ లక్ష్మణ్, రవి,రాజు,మంగీలాల్,ఫుల్ సింగ్,అంజి,హరియా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజే విజయవంతమైన ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం

**కొత్తగూడెం, జూలై 11 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ, రాష్ట్ర, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఆరేపల్లి (వరంగల్) వైద్య బృందం సహకారంతో నిర్వహిస్తున్న రెండు రోజుల ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరానికి తొలి రోజు విశేష స్పందన లభించింది. కొత్తగూడెం పట్టణంలోని శ్రీ వివేకానంద విద్యాలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో శనివారం సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో 15 రకాల వైద్య పరీక్షలు నిర్వహించగా, 30 మంది వైద్యులు, వైద్య సిబ్బంది సేవలందించారు. వైద్య పరీక్షల్లో ముగ్గురికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించి, తదుపరి చికిత్స కోసం అవసరమైన సూచనలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం కూడా శిబిరం కొనసాగుతుందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ బాషా, కొత్త గూడెం మేయర్ మూడ్ గణేష్, డీసీసీ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న, పెండ్యాల విజయభాస్కర్, యెలుగూరి నగేష్ కుమార్, కూరా శ్రీధర్, కొదుమూరి కోటేశ్వరరావు, కొదుమూరి భాను ప్రకాశ్, దారా ధీరజ్, వారణాసి సురేష్, నరసింహా, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మారెడ్డి జయంతి సందర్భంగా ఆదివాసి విద్యార్థులకు సిద్ధార్థ రెడ్డి చేయూత

**కొత్తగూడెం, జూలై 11 (తెలంగాణ వాణి)**
ప్రముఖ విద్యాసంస్థల అధినేత సిద్ధార్థ రెడ్డి తన తండ్రి లక్ష్మారెడ్డి జయంతి సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద ఆదివాసి విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేసి విద్యాభ్యాసానికి చేయూత అందించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. అనంతరం గంగమ్మ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సిద్ధార్థ రెడ్డి, చిన్నారుల సంక్షేమం కోసం సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్ జ్యోతిని అభినందించారు. కేంద్రానికి అవసరమైన మౌలిక వసతులు, ఇతర అవసరాల



కల్పనలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన పునాదని, పేద, ఆదివాసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని తెలిపారు. సిద్ధార్థ రెడ్డి చేపట్టిన సేవా కార్యక్రమాలను స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.




# మార్చి 2027 నాటికి భూ రీ-సర్వే పూర్తి..

తెలంగాణలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్ర వ్యాప్తంగా భూ రీ సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ, తదితర అంశాలపై మంత్రి శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యలను పరిష్కరించినప్పటికీ, అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు



కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని, అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు.నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ప్రెస్ క్లబ్లో డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి స్క్రీనింగ్ క్యాంప్



**నిజామాబాద్ జూలై 11: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్లో జర్నలిస్టులకు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి స్క్రీనింగ్ క్యాంపులో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే మాట్లాడుతూ.. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి క్యాంపులో ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ప్రీ విలేజ్ కార్డును సైతం జర్నలిస్టుల కోసం అందజేశారని, ఇందులో జె హెచ్ ఎస్ ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా కంటి ఆపరేషన్ సైతం నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ అగర్వాల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇచ్చే కార్డు తో పాటు జెహెచ్ఎస్ లో ఉచిత ఓపి, ఉచిత కంటి పరీక్షలు, ఉచిత సర్జరీలు నిర్వహిస్తారని తెలిపారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కు వెళ్లకుండా నిజామాబాద్ అగర్వాల్ ఆసుపత్రిలోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్



**నిర్మల్, జూలై 11 (తెలంగాణ వాణి):**
ఖానాపూర్ పట్టణంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను సేకరించి, నిర్దేశిత గడువులోగా ఆన్లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లకు ఫారాలు పూరించడంలో అవసరమైన సహకారం అందించడంతో పాటు, మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసీల్దార్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూముల సర్వే, రీసర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి:

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**




**నిర్మల్, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రాష్ట్రంలో భూముల సర్వే, రీసర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూముల సర్వే, రీసర్వే అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ మ్యాపులు లేని గ్రామాలకు మ్యాపులు తయారు చేసేందుకు సర్వేను చేపట్టినట్లు వివరించారు. ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో అత్యాధునిక సాంకేతికత వినియోగించి రీసర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సర్వే, రీసర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని చెప్పారు. కలెక్టర్లు స్వయంగా ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. సర్వే, రీసర్వే లను వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హసన్పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం



**ఎల్లారెడ్డి, జూలై 11 (తెలంగాణ వాణి)**
మహమ్మద్నగర్ మండలం హసన్పల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అనంతరం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి, గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు చేరేలా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

### హసన్పల్లిలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

**ఎల్లారెడ్డి, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: మహమ్మద్నగర్ మండలం హసన్పల్లి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి బీఎల్ఏలు, బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా పంపిణీ చేసి, వాటిని సక్రమంగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని అవగాహన



కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరికి ఓటు హక్కు అందేలా ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుందని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇంటింటికి వెళ్లి సేవలందిస్తున్న బీఎల్ఏలు, బీఎల్ఓల సేవలను అభినందించారు. ప్రజలంతా అధికారులకు సహకరించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై ప్రత్యేక దృష్టి

- బి.ఎల్.ఓ లు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు సేకరించాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
- సోన్, లక్ష్మణచందా మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన

**నిర్మల్, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్.ఐ.ఆర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సోన్, లక్ష్మణచందా మండలాల్లో పర్యటించి, జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఓటరు



జాబితా సవరణకు సంబంధించిన ఫారమ్‌లను సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లు ఫారమ్‌లు నింపే సమయంలో అధికారుల సహకారం అందించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. బి.ఎల్.ఓ.లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. రోజువారీగా నిర్దేశించుకున్న లక్ష్యాలను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం లక్ష్మణచందా మండలం పార్పల్లి గ్రామంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గ్రామంలో మొత్తం ఓటర్ల సంఖ్య, పంపిణీ చేసిన ఫారమ్‌లు, ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులు, పూర్తి చేసిన డిజిటలైజేషన్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా సూపర్ వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని, తప్పులు లేని జాబితా రూపకల్పనకు కృషి చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో తహసిల్దార్లు సంతోష్, సరిత, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి బండి సంజయ్ కుమార్ లక్ష్యం

**బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**హుస్నాబాద్ జూలై 11 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణం బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు బ్రెడ్ వితరణ చేసి అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు ఒక్క సామాన్య కార్యకర్త నుండి మొదలై కార్పొరేటర్ కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి రాణిస్తున్నారు అంటే వారు క్రమశిక్షణ పట్టుదల ఎంత గొప్పదో తెలుసు కోవాల్సిన అవసరం ఉన్నదని వారు అన్నారు పేద ప్రజలకోసంహుస్నాబాద్ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజల అత్యవసర చికిత్స కోసం కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి అత్యాధుని క పరికరాలు ఇప్పించడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం విద్య అనేది భారం కాకూడదని ఉద్దేశంతో పేద విద్యార్థులకు విద్యను మరింత దగ్గర చేసే విధంగా కరీంనగర్ పార్లమెంట్ వ్యాప్తంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ , అదేవిధంగా పదో తరగతి విద్యార్థుల ఫీజులు సైతం చెల్లించిన ఘనత బండి సంజయ్ కుమార్ గారిని భవిష్యత్తులో ప్రజా జీవితంలో ఆయురా రోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేసేందుకు మరింత శక్తిని వారికి భగవంతుడు కల్పించాలని వారు కోరుకుంటూ జన్మదిన శు భాకాంక్షలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్, లక్కిరెడ్డి తిరుమల, మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్ నాయక్, బొమ్మగాని సతీష్ తగరం లక్ష్మణ్, రాయకుంట చందు బత్తుల చంద్రమౌళి బోనగిరి





రవి బొడిగ వెంకటేష్, సాయి, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు.

**హుస్నాబాద్ జూలై 11 (తెలంగాణ వాణి అర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మ దినాన్ని పురస్కరించు కుని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శివ బీజేపీ నాయకులతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా ఎదగడం గొప్పవిషయమని, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత పదవులు వారు అధిరోహించాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్ర



పసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లె లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు కాయిత అరుణ్ రెడ్డి, ఆశాడపు శ్రీనివాస్, అబ్బిడి లింగారెడ్డి, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, బొనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, మొలుగూరి గణేష్, నాయకులు ఎల్కపల్లి నవీన్, రమేష్, శ్రీను కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## 1.48 నిమిషాల్లో 50 భౌతిక యూనిట్లు.. విద్యార్థినికి ప్రపంచ రికార్డు

**పెద్దపల్లి, జూలై 11 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని యూనివర్సల్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని డి. మహాలక్ష్మి ప్రపంచ రికార్డు సాధించింది. 2026 మార్చి 20న నిర్వహించిన ప్రపంచ రికార్డు ప్రయత్నంలో కేవలం 1 నిమిషం 48 సెకన్లలో 50 భౌతిక పరిమాణాల యూనిట్లను రాసి అరుదైన ఘనతను తన పేరిట నమోదు చేసుకుంది. ప్రపంచ రికార్డు సాధించిన మహాలక్ష్మిని పాఠశాల కరస్పాండెంట్ మహమూద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయులు అభినందించి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మీర్జాపూర్‌లో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**హుస్నాబాద్ రూరల్, జూలై 11 (తెలంగాణ వాణి):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి బండి సంజయ్ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కేంద్రాన్ని సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్లు, చిరునామాల సవరణ, తొలగింపుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొమ్మగాని సతీష్, పూదరి కిష్టయ్య, బైరి అరుణ్, భూతగడ్డపు బాలరాజు, పుట్ట కొమురయ్య, కొలిపాక కిరణ్, వంగ శ్రీనివాస్ రెడ్డి, సంపత్, కనకయ్య, మల్లయ్య, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొట్లపల్లిలో వైభవంగా 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**హుస్నాబాద్ రూరల్, జూలై 11 (తెలంగాణ వాణి):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండో రోజు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాపిత దేవతా పూజ, మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకం, చండీ హోమం, రుద్ర హవనం తదితర విశేష పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పి. కిషన్‌రావు, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై అవగాహన

**రాజాపేట, జూలై 11 (తెలంగాణ వాణి):**
సోమవారం నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేసి మింగించనున్నట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 5,507 మంది పిల్లలను గుర్తించినట్లు వైద్యాధికారులు



వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి కారి చందా రమేష్, పాఠశాలల ఉపాధ్యాయులు ఆరోగ్య విస్తరణ అధికారి బీకు నాయక్, సూపర్ వైజర్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, అనిత, అలేఖ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేర్‌ఖాన్‌పల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో



**పటాన్‌చెరు--హత్నూర్, జూలై 11 (తెలంగాణ వాణి):**
హత్నూర్ మండల రెవెన్యూ అధికారి షేక్ పర్వీన్ శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, శేర్‌ఖాన్‌పల్లిని ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణను పరిశీలించారు. పాఠశాల పరిశుభ్రత, పచ్చదనం, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించిన ఆమె, మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఆరా తీశారు. అక్షయపాత్ర ఫౌండేషన్ అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి, గుడ్డు, రాగిజావా వంటి పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువులు, అభిరుచులు తెలుసుకున్నారు. తదుపరి సందర్శనలో ఇంగ్లీష్ బోధిస్తానని హామీ ఇవ్వగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఆధార్ కార్డులో మార్పులకు అవసరమైన ధృవపత్రాల కోసం మీ–సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ, బాలుర మరుగుదొడ్ల పనులను పరిశీలించి, ఆటస్థలాన్ని చదును చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిశుభ్రత, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల సేవాభావాన్ని ప్రశంసిస్తూ ప్రధానోపాధ్యాయుడు చండూరి సంతోష్‌రాజ్‌తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌రాజ్ మాట్లాడుతూ, అధికారుల ఆకస్మిక తనిఖీలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాల మెరుగుదలకు దోహదపడతాయని, ఎమ్మార్వో అందించిన సూచనలు పాఠశాల అభివృద్ధికి ఉపయోగపడతాయని తెలిపారు.

## గణితంతో క్లిష్ట సమస్యలకు సులభ పరిష్కారాలు..

**- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో ఐఐటీ బాంబే ప్రొఫెసర్ శివాజీ గణేష్**



**పటాన్‌చెరు, జూలై 10 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
గణిత శాస్త్రంలోని సరైన విధానాలను అనుసరిస్తే క్లిష్టంగా కనిపించే సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనవచ్చని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బాంబే ప్రొఫెసర్ డాక్టర్ శివాజీ గణేష్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన "పాక్షిక అవకలన సమీకరణాలు (పీడీఈలు), వైవిధ్య విశ్లేషణ" అంశంపై ప్రసంగించారు. స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత, గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో "ఒక ఆలోచన--మూడు సమస్యలు--ఒక పద్ధతి" అనే సూత్రం ద్వారా విభిన్న గణిత సమస్యలను ఒకే విధానంతో పరిష్కరించవచ్చని వివరించారు. గణిత శాస్త్రంలో పరిశోధన, సమస్యల పరిష్కారంలో ప్రత్యక్ష పద్ధతుల ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ మోతెహర్ రెజా ప్రొఫెసర్ శివాజీ గణేష్‌ను సత్కరించారు. గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్, ప్రొఫెసర్ బి.ఎం. నాయుడు, డాక్టర్ శివారెడ్డి శేరిల పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సమన్వయం చేశారు.

## నేడు పటాన్‌చేరుకు మాజీ మంత్రి హరీశ్‌రావు

**బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వం, ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు**

**పటాన్‌చెరు, జూలై 11 (తెలంగాణ వాణి):**



బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) అంశాలపై ఆదివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేత తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అవగాహన సదస్సు కొనసాగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గోశాల ఏర్పాటు అభినందనీయం

### సుల్తాన్పూర్ లో గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, జూలై 11, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ సర్కిల్ అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోశాల ను శనివారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాతల సంరక్షణ, సేవ, పరిరక్షణ కోసం గోశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గోశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజు, శ్రీకాంత్, గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి బిఆర్ఎస్ శ్రేణులు స్వాగతం



**వనపర్తి : జులై 11, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విదేశీ పర్యటన ముంగించుకొని స్వదేశానికి తిరిగివచ్చిన సందర్భంగా వారి స్వగృహంలో గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డికి జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పూల బుకే ఇచ్చి స్వాగతం పలికారు.విదేశీ పర్యటనలో తెలంగాణ ఎన్నారైలను కలిసి రాష్టములో రాజకీయ పరిస్థితులు,కుంటుపడిన అభివృద్ధి తదితర అంశాలు వివరించి చైతన్యపరిచి బి.ఆర్.ఎస్ పార్టీ ప్రతిష్ఠ ఇనుమడింప జేశారని నందిమల్ల.అశోక్ అన్నారు.నిరంజన్ రెడ్డికి స్వాగతం పలికిన వారిలో కె.మాణిక్యం,సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్ రావ్,రఘువర్ధన్ రెడ్డి, గంధం.పరంజ్యోతి,ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి,జోహెబ్ హుస్సేన్, సయ్యద్.జమీల్,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము, హర్షవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ చారి, ఖాదర్భా,బలీద్ పల్లి.అంజి తదితరులు ఉన్నారు.

# పేదల కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం

### సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, జూలై 11 (తెలంగాణ వాణి)**
ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.35,91,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఖమ్మంలోని తన



క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు



కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారంల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- రోజుకు కనీసం 100 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేయాలి
- బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు కలెక్టర్ ఆదేశం

**వనపర్తి : జులై 11, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఆర్డీఓ కార్యాలయంతో పాటు పట్టణంలోని కేడీఆర్ నగర్, చందాపూర్ గ్రామాల్లో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించి బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి బీఎల్‌వో రోజుకు కనీసం 100 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వాలంటీర్ల సహాయాన్ని తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలు నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సంబంధిత బీఎల్‌వోలకు తిరిగి అందజేయాలని విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ఫారాలను సమర్పించని పక్షంలో ఓటరు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉందని ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించిన కలెక్టర్, 2002 ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను గుర్తించడంలో ఓటర్లకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా సిబ్బంది పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. అనంతరం కేడీఆర్ నగర్‌లో తనిఖీ నిర్వహించిన కలెక్టర్, కొంతమంది బీఎల్‌వోలు ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు అందజేసి, సకాలంలో వాటిని సేకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని కఠినంగా హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఏలియన్స్ స్పేస్ స్టేషన్‌లో జోరుగా SIR కార్యక్రమం



**తెల్లాపూర్ జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా ఏలియన్స్ స్పేస్ స్టేషన్ ఆవరణలో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు సి.పి. రెడ్డి పర్యవేక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు దీూా అంజనేయులు ఓటర్ల వివరాలను సేకరిస్తూ, అవసరమైన ఫారాలను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రోహిణి, నవరి శ్రీనివాస్ రెడ్డి, ధరణి రాజు, సుధాకర్ రెడ్డి, మధు తలారి, నల్ల మధుప్రకాశ్ రెడ్డి, ఎన్. అంజనేయులు, పాండు, భుజంగం రెడ్డి పాల్గొని ఓటర్లకు SIR ప్రక్రియపై అవగాహన కల్పించారు. అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు ఎం. మహేష్, సాయి దేవ హర్ష, ప్రశాంత్, జె. మహేష్ పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ SIR కార్యక్రమానికి సహకరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఆదిలాబాద్, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా భూ రీ–సర్వేను అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం సమీకృత కలెక్టరేట్ నుంచి భూ రీ–సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన



పరిష్కరించాలని సూచించారు. భూ భారతి సమర్థ అమలుకు భూ రీ–సర్వే కీలకమని పేర్కొన్న మంత్రి, శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ–సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఉట్నూర్ ఆర్డీవో మోహన్ సింగ్, ఏవో డా. ఎస్తేర్ వర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పంచాయతీలకు బోర్లు మంజూరు : ఎంపీ వద్దిరాజు

**కొత్తగూడెం, జూలై 11 (తెలంగాణ వాణి)**



కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ సర్పంచ్ లు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామ పంచాయతీలకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి 14 మంచినీటి పవర్ బోర్లు మంజూరు చేశారు. ఆయా పంచాయతీలకు చెందిన సర్పంచ్ లు ఇటీవల ఎంపీ రవిచంద్ర ను కలిసి తమ పంచాయతీల్లో తాగు నీరు, రోడ్లు, సైడ్ కాలువలు వంటి మౌలిక సదుపాయాలకు ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు కేటాయించమని కోరుతూ ఆయనకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ ల వినతికి సానుకూలంగా స్పందించిన ఎంపీ రవిచంద్ర.. పంచాయతీల అభివృద్ధికి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి, మొదట 10 మంచినీటి పవర్ బోర్లు మంజూరు చేశారు. ఈ మేరకు మంజూరు ఉత్తర్వులను సర్పంచ్ లకు అందజేశారు. తాము అడిగిన వెంటనే పెద్ద మనసుతో స్పందించి మంచినీటి పవర్ బోర్లు మంజూరు చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు బీఆర్ఎస్ సర్పంచ్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించాలి

**స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్**

**కరీంనగర్, జూలై 11 (తెలంగాణ వాణి):**
జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం నిర్వహించిన 'స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పోర్ట్స్ యూనివర్సిటీ కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌ల శిక్షణ ద్వారానే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు చెందిన కోచ్‌లు విశాల్, ఇతర నిపుణులు వార్మప్, కూల్‌డౌన్ వ్యాయామాలు, క్రీడల్లో



తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గాయాల నివారణ, ఫిజియోథెరపీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, కోచ్‌లు, సుమారు 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చైర్మన్ ను సత్కరించిన మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్



**రాజాపేట, జులై 11 (తెలంగాణ వాణి విలేకరి)**
రేణికుంట పి ఎ సి ఎస్ చైర్మన్ గా నియమితులైన నమిల మహేందర్ గౌడ్ ను రాజాపేట మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, మండల జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు ఉప్పల రమేష్ శాలువాతో సత్కరించి మిఠాయి అందజేశారు. చైర్మన్ పదవి లభించడం లో ముఖ్య పాత్ర "వార్త" దిన పత్రిక పోషించిందని కొనియాడుతూ ఉప్పల రమేష్ ను శాలువతో సత్కరించారు. కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేర్ బాలరాజు గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజాపేట టౌన్ ప్రెసిడెంట్ ఐరేణి నవీన్ కుమార్, బల్ల మహేష్, సురేష్ తదితరులున్నారు.

## జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించాలి

- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్
- ముగిసిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమం

**కరీంనగర్:జులై 11(తెలంగాణ వాణి)**
జిల్లా వ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించా ల్సిన బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని ఆయన వ్యాయామ ఉపాధ్యాయు లను పరిచయం చేసుకొని ప్రారంభించారు.రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన స్పోర్ట్స్ యూనివర్సి టీలో భాగంగా ఈ కార్యక్రమా న్ని నిర్వహిస్తుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల మరియు కోచ్ ల శిక్షణలోనే విద్యార్థులు రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి వచ్చిన అతిథి కోచ్ విశాల్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడాశిక్షణను అందించే ముందు చేయించ వలసిన వామ్ అప్ అనంత రం చేయాల్సిన కూల్ డౌన్ ఎక్సర్సైజ్ ల గురించి వివరిం చారు.విద్యార్థుల శారీరక తత్వాన్ని బట్టి వారికి నచ్చే క్రీడాంశాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపిక చేయాలన్నారు.అలాగే మరో కోచ్ మాట్లాడుతూ పాఠశాల ల్లో చిన్నారులకు నిర్వహించ వలసిన క్రీడలు తీసుకోవలసి న జాగ్రత్తలను గురించి వివరించారు.అలాగే చిన్నత నంలో విద్యార్థులు



చేసే తప్పిదాలను వివరిస్తూ వాడికి పరిష్కారాలను తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు క్రీడల సమయంలో జరిగే వివిధ శారీరక దెబ్బలను తెలిపారు. అలాగే వాటికి పరిష్కార మార్గంగా ఫిజియోథెరపీ ఎలా చేయాలో సూచించారు. అనంతరం క్రీడా పాఠశాల విద్యార్థులతో వివిధ రకాలైన వామప్పులను చేపించి వ్యాయామ ఉపాధ్యాయు లకు చూపించారు.ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ కోచ్ రహీం,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆడపు శ్రీనివాస్, ఏ శంకరయ్య,జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్, హెచ్ ఎం శ్రీనివాస్,వివిధ క్రీడా సంఘాల బాధ్యులు గిన్నె లక్ష్మణ్,వంగపల్లి సూర్య ప్రకాష్,వీరన్న,కట్ట సంతోష్,డి సత్యానంద్,ఆర్ నరసయ్య, పి శ్రీనివాస్ లతోపాటు క్రీడా పాఠశాల కోచ్ లు ఇందిరా, పవన్,శ్రీకాంత్,శ్యాం,చంద్ర శేఖర్,వి కిష్టయ్య,విక్రమ్, సంపత్ మరియు జిల్లాలోని 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా జీతాలు లేవు.. ఆరోగ్య మిత్రుల ఆవేదన

మర్రిగూడ : గత నాలుగు నెలలుగా ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ పరిధిలో పనిచేస్తున్న నల్లగొండ జిల్లా ఆరోగ్య మిత్రులకు వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోగ్య శ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య తెలిపారు. ఆయన ఇక్కడి విలేకరులతో శనివారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతి నెల ఒకటో తేదీన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినా, ఆరోగ్య మిత్రులకు నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడం బాధాకరమన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసి, ఇక పై ప్రతినెలా సకాలంలో జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నాయినిపల్లి మైసమ్మ దేవస్థానాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్





**నాగర్ కర్నూల్, జూలై 11 (తెలంగాణ వాణి)**
అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ. ప్రతి ఆదివారం వచ్చే వేలాది మంది భక్తులకు అన్ని వసతులు కల్పించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచన. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, షెడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశం. ట్రాఫిక్ సమస్యల నివారణకు రహదారి విస్తరణ, ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని సూచన. వాహనాల పూజల కోసం ప్రత్యేక స్థలం, యూ-టర్న్, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశం. ఆలయ అభివృద్ధిపై సోమవారం గ్రామసభ నిర్వహించి తీర్మానాలు చేయాలని కలెక్టర్ ఆదేశం గ్రామసభలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని సూచన.దేవదాయ శాఖ అనుమతులతో ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఈవోకు ఆదేశం. ప్రతి ఆదివారం జరిగే అన్నదానాలు, విందు కార్యక్రమాలకు ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని సూచన. విందు కార్యక్రమాలకు ఈవో ద్వారా అనుమతులు, ఎక్సైజ్ శాఖ అనుమతులు తప్పనిసరి చేయాలని ఆదేశం. భక్తులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం. పెద్ద కారుపాముల గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్. ఈ నెల 24లోగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం. అర్హులైన ప్రతి ఓటరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని బీఎల్వోలకు కలెక్టర్ ఆదేశం.

## మాజీ సర్పంచ్ రాజ కొమురయ్య మృతి



**శంకరపట్నం:జూన్ 11 (తెలంగాణ వాణి)**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం గ్రామ మాజీ సర్పంచ్ గొడిశాల రాజ కొమురయ్య(65) హైదరాబా దులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శు క్రవారం రాత్రి మరణించారు.శనివారం ఉదయం స్వగ్రామానికి ఆయ న భౌతిక కాయం చేరుకోగా మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన ప్రజా ప్రతినిధు లు,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పుర ప్రముఖు లు,గ్రామస్తులు సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.రాజ కొమురయ్య మృతితో కేశవ పట్నం శోకసముద్రంలో మునిగింది.మిన్నంటిన బంధువుల రోదనలు గ్రామ స్తుల హృదయాలను కలచివే శాయి.గ్రామంలోని భజన మండలి రాజ కొమురయ్య ఆత్మశాంతికి గీతా పారాయ ణం పఠించి,శాంతి మంత్రం జపించి మౌనం పాటించారు. రాజ కొమురయ్య 2001- 2006 సమయంలో గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. అనంతరం ఆయన సతీమణి ఎంపీటీసీగా రెండు పర్యా యాలు గ్రామానికి విశేష సేవలందించి ఎన్నో అభివృద్ధి పనులు చేశారు.రాజ కొము రయ్య గ్రామంలో అజాత శత్రువుగా,నిస్వార్థపరుడిగా గ్రామానికి చేసిన సేవలు మర్చిపోలేనివని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు ఆయన సేవలనునెమరు వేసుకు న్నారు.నిష్కల్మష వ్యక్తిగా, చిరునవ్వుతో ఆప్యాయ పలకరింపులతో అందరి తలలో నాలుకల మెదిలేవా రని ముఖ్యంగా ముందు నడిచి గ్రామస్తుల సహాయ సహకారాలతో గ్రామంలోని పురాతన పోచమ్మ దేవాల యాన్ని నూతన హంగులతో నిర్మించి కేశవపట్నం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన సేవలను కొనియాడుతూ ఆయన మృతి తీరని లోటుగా గ్రామస్తులంతా శోకంలో మునిగారు.గ్రామస్తులు, అభిమానులు,యువత రాజకొమురయ్య అమర్ రహే నినాదాలతో అనేకమంది జోహార్ల నడుమ అంతిమ యాత్ర సాగింది.తనయుడు ప్రవీణ్ తండ్రి చితికి నిప్పు పెట్టడంతో అందరూ రాజకొ మురయ్యకు అంతిమ వీడ్కోలు పలికారు. అంతిమ యాత్రకు హాజరైన మాన కొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పాడెను మోసి మాజీ సర్పంచ్ కి కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఈ నెల 24లోగా ఓటర్ల నమోదు పూర్తి చేయాలి

**అర్హుల ఓటు తొలగొద్దు.. అనర్హులది ఉండొద్దు: కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**అచ్చంపేట, జూలై 11 (తెలంగాణ వాణి):**



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం పరిశీలించారు. సాయినగర్‌లో ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, ఆన్‌లైన్ డిజిటలైజేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన ఆయన, ఓటరు వివరాలను స్వయంగా నమోదు చేశారు. ఈ నెల 24లోగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు పూర్తి చేయాలని, ప్రతి బీఎల్వో రోజుకు కనీసం 60 నమోదు ప్రక్రియలు పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, అనర్హుల పేర్లు జాబితాలో లేకుండా పారదర్శకంగా పరిశీలించాలని సూచించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని, డీఎస్ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా డూప్లికేట్ ఓట్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిరునామా, పేరు, వయస్సు తదితర వివరాల్లో మార్పులు ఉన్నవారు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# మహిళల సాధికారతతోనే వికసిత భారత్ సాధ్యం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

- చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు కేంద్రం చారిత్రాత్మక నిర్ణయం
- 'మై భారత్' పోర్టల్ పోస్టర్ల ఆవిష్కరణ
- లోక్‌భవన్‌లో పలువురు ప్రముఖులతో భేటీ

**హైదరాబాద్:జులై 11 (తెలంగాణ వాణి ప్రతినిది)**
మహిళల సాధికారత, యువత శక్తివంతం కావడమే దేశ సమగ్రాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సముచిత అవకాశాలు కల్పించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. లోక్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నేడు తెలంగాణకు చెందిన వికసిత్ వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రామ్, వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ విజేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ,మహిళల రాజకీయ సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం 'నారీ శక్తి వందన్ అధినియం' పేరుతో 106వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిందని చెప్పారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వే షన్లు కల్పించే ఈ చారిత్రాత్మక నిర్ణయం దేశ రాజకీయాల్లో మహిళల



పాత్రను మరింత బలోపేతం చేస్తుందన్నారు. రాబోయే 2029 ఎన్నికల తర్వాత చట్టసభల్లో మహిళ ల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జనధన్ యోజన ద్వారా కోట్లాది మంది, ముఖ్యంగా మహిళలు, తొలిసారిగా బ్యాంకింగ్ వ్యవ స్థలో భాగస్వాములయ్యారని గవర్నర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలతో మహిళలను అనుసంధానం చేయడంవల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధినేరుగా వారి ఖాతాలకు చేరుతోందని, దీంతో మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు పారదర్శకత కూడా పెరిగిందని పేర్కొన్నారు.
చిన్న, సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే మహిళలు, యువతకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా ఉపాధి కల్పించే పారిశ్రామికవే త్తలుగా ఎదగాలని యువ తకు పిలుపునిచ్చారు. ప్రపంచంలోని ఏ దేశానికి వెళ్లినా భారతీయులుగానే మన గుర్తింపు ఉంటుందని గవర్నర్ పేర్కొన్నారు. విదేశాల్లో స్థిరపడిన యువతతో పాటు దేశంలోని ప్రతి యువకుడు భారతీయత, దేశభక్తి, సాంస్కృతిక విలువలను గర్వంగా నిలబెట్టాలని కోరారు. దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతి,జీవన విధానం, స్థానిక సమస్యలు, ప్రజల ఆచార వ్యవహారాలను తెలుసుకునే దృక్పథాన్ని యువత అలవర్చుకోవాలని సూచించారు. జాతీయ సమైక్యతను బలోపేతం చేయడంలో యువత, మహిళలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 'మై భారత్' పోర్టల్‌లో యువత నమోదు చేసుకునేందుకు రూపొందించిన ప్రచార పోస్టర్లను గవర్నర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ స్నేహల్ దినేశ్వర్, అసిస్టెంట్ డైరెక్టర్ జి.రాజేష్, జిల్లా యువజన అధికారి ఆర్.శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

**పలువురు ప్రముఖులతో గవర్నర్ భేటీ**
అనంతరం లోక్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ లోక్‌సభ సభ్యుడు రామ్ బౌల్ నిషాద్, పద్మశ్రీ పురస్కార గ్రహీత మురళీ మోహన్, న్యూఢిల్లీకి చెందిన రామ్ గోపాల్ కాకా, జేబీఈఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జె.వి.కృష్ణారావు, పాత్ క్రియేటర్స్ (జేబీఈఎస్) మేనేజింగ్ డైరెక్టర్ ఆశిష్ చింతకాయల, గోరఖ్‌పూర్‌కు చెందిన ధీరజ్ దూబే తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు.

## ప్రయాణికులను ఆగం చేసిన ఆర్టీసీ బస్సు



**శంకరపట్నం, జూలై 11 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ నుండి హుజురాబాద్ కి శనివారం వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు మధ్యలో శంకర పట్నం మండల కేంద్రం కేశవ పట్నం బస్టాండు వెళ్లాల్సింది. అక్కడ దిగాల్సిన ప్రయాణికు లను,ఎక్కాల్సిన ప్రయాణి కులను తీసుకొని హుజురా బాద్ కు వెళ్లాలి.కాగా నూత నంగా నిర్మితమవుతున్న నాలుగు వరుసల రహదారి లో తాడికల్ నుండి కేశవ పట్టణానికి గల సర్వీస్ రోడ్ మరమ్మతుల కారణంగా మూసివేయడంతో ఫ్లైఓవర్ మీదుగా వాహనాలు వెళుతు న్నాయి.అయితే కేశవపట్నం గ్రామానికి గల సర్వీస్ రోడ్ గుండా ఆర్టీసీ బస్టాండుకు బస్సులు చేరుతున్నాయి.ఈ నేపథ్యంలో ఈ నేపథ్యంలో శనివారం కరీంనగర్ నుండి బయలుదేరిన ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్ మార్గం తప్పి నాలుగు వరసల రహదారి మీదుగా మొలంగూర్ గ్రామ ఎక్స్ రోడ్ దాటాక కొద్ది దూరం లో సుమారు కేశవపట్నం బస్టాండ్ లో దిగాల్సిన 20 మంది ప్రయాణికులను రోడ్డుపై దింపేసి వారిని డ్రైవ ర్,కండక్టర్లు ఆగం చేశారు.ఈ విషయమై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ హుజు రాబాద్ డిపోకు చెందిన ఏపీ 15 జడ్ జీరో వన్ ఫోర్ నైన్ నంబరు గల బస్సు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని కేశవపట్నం ఎక్స్ రోడ్ వద్ద ఫ్లైఓవర్ పై ఒక విద్యార్థిని దిగింది.అప్పటికే కేశవపట్నం లో దిగాల్సిన ప్రయాణికులు మార్గం తప్పిన బస్సుకి కేశవపట్నం బస్టాండ్ కి ఇలా వెళ్లాలని చెబుతున్న కండక్టర్ ఫోన్లో మాట్లాడుతూ నిర్లక్ష్యం గా వ్యవహరించి తమని గమ్యంలో కాక అంతకుమించి తీసుకెళ్లి దింపేసి ఆగం చేశా రని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయాణికు లను ఆగం చేసిన బస్సు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రయాణికులు కోరారు.

## గవర్నర్‌ను కలిసిన టీజీ-రెరా చైర్మన్, బీసీ జేఏసీ



**హైదరాబాద్, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిది)**
తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ-రెరా) చైర్మన్ కె.ఎస్. శ్రీనివాస రాజు శనివారం లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టీజీ-రెరా పనితీరు,చేప డుతున్న కార్యక్రమాలు, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, జవాబు దారీతనం,వినియో గదారుల హక్కుల పరిరక్షణ కోసం అమలు చేస్తున్న చర్యల గురించి గవర్నర్‌కు ఆయన వివరించారు. అనంతరం బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (బీసీ జేఏసీ) చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలోని ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసింది. ఫీజుల బకాయిలు తక్షణమే చెల్లించాలని, పాత పద్ధతిలోనే ఫీజు రియంబర్స్మెంట్ పథకా న్ని అమలు చేయాలని కోరుతూ మెమొరాండం అందజేశారు.తదనంతరం బీజేపీమైనారిటీ మోర్చా తెలంగాణకు చెందిన జగ్మోహన్ సింగ్ నేతృత్వంలో ని ప్రతినిధి బృందం గవర్నర్ ను కలిసింది.

## విశాల ఐక్య పోరాటాలతోనే సామాజిక న్యాయం

**సీపీఐ నేత మధుకర్**

**వనపర్తి, జూలై 11 (తెలంగాణ వాణి):**
విశాల ఐక్య ప్రజా పోరాటాల ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని సీపీఐ రాష్ట్ర నేత మధుకర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో కొనసాగుతున్న సీపీఐ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు.ప్రజల్లో కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. శిక్షణ తరగతుల్లో నాయకత్వ లక్షణాలు, కులం--వర్గం, సామాజిక న్యాయం, లౌకికవాదం, పార్టీ కార్యక్రమాలపై పలువురు నిపుణులు, పార్టీ నాయకులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ, సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు,



నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఎస్.యం.డి.ఫయాజ్ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ గద్వాల జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు, నారాయణపేట జిల్లా కార్యదర్శి నరసింహ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, సిపిఐ వివిధ జిల్లాల నేతలు కలవతమ్మ, రమేష్,పి.సురేష్, గోపాలకృష్ణ, శ్రీరాములు, మోష, భాస్కర్, కృష్ణవేణి,గీత,ఎం.డి.కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో వ్యర్థాల వర్గీకరణపై అవగాహన



**తెల్లాపూర్, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఐటీసీ--వావ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా శనివారం జెడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్‌లో 4-స్ట్రీమ్ వ్యర్థాల వర్గీకరణ, రీసైక్లింగ్, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా వర్గీకరించే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమాన్ని శ్రీమతి మిన్నుమ్ రెడ్డి సాహితి సమన్వయం చేశారు.

## లబ్ధిదారులతో గృహప్రవేశం చేసిన కలెక్టర్ రాజర్షి షా

**ఓటర్ మ్యాపింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి: అధికారులకు ఆదేశం**

**ఆదిలాబాద్, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గుడిహత్నూర్ మండలం కొల్హారి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ నాణ్యత, మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఆయన, అర్హులైన ప్రతి ఎద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు పురోగతిని సమీక్షించారు. 18 ఏళ్లు పూర్తయిన ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ, డూప్లికేట్, మరణించిన



వారి పేర్లు జాబితాలో లేకుండా పారదర్శకంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హైదరాబాద్‌లో కేంద్ర రైల్వే, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు రైల్వే అభివృద్ధి పనులపై వినతిపత్రం సమర్పించారు. ఆదిలాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ), రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) నిర్మాణాలకు కేంద్రం 100 శాతం నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ పరిహారం కోసం పెండింగ్‌లో ఉన్న రూ.14.89 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే ఆదిలాబాద్ రైల్వే స్టేషన్--తాటిగూడ మధ్య ఫుట్ ఓవర్ బ్రిడ్జి, గిమ్మ, బోరాజ్, మహాలక్ష్మీవాడ, ఆదిలాబాద్ అర్బన్ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం కొత్త రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## నిర్మల్ పట్టణంలో ఘనంగా 'తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్'.

**నిర్మల్, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 'తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లకు ఆధునిక శిక్షణా విధానాలు, ఫిట్‌నెస్, స్పోర్ట్స్ సైన్స్, పోషకాహారం, గాయాల నివారణపై నిపుణులు అవగాహన కల్పించారు. క్రీడలలో ప్రతిభను మెరుగుపరచేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఉప సంచాలకులు సుజాత, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, వైఐపీఈఎస్‌యూ జిల్లా నోడల్ అధికారి శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రవీందర్ గౌడ్, కోచ్‌లు, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**చిగురుమామిడి జులై 11 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ చిగురుమామిడి మండల పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్ ,పంపిణీ చేశామన్నారు. బీజేపీ నాయకులు మాట్లడుతు బండి సంజయ్ కుమార్ పేద ప్రజలకోసం కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి కోసం హిందూ ధర్మ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని ,సామాన్య కార్యకర్త నుండి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి గా ఎంతో కష్టపడి ఎదిగిన తీరు బీజేపీ కార్యకర్తలకు ఆదర్శమని తెలియజేశారు. బండి సంజయ్ కుమార్ ఇలాంటి పుట్టిన రోజు



వేడుకలు మరెన్నో జరుపుకొని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి, మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించి పేద ప్రజలకోసం సేవ చేయాలని కోరుకుంటూన్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోబి.జే. వై . ఎమ్ జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్, మండల అధ్యక్షుడు పోలోజ్ సంతోష్, అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,.జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యల మురళీ మనోహర్ సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు పైడిపేల్లి శ్రీనివాస్ అచ్చ రవీందర్ ఓబీసీ మూర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య మాజీ ఉపసర్పంచ్ బుద్ధర్తి మహేందర్ కంది శంకర్ బుర్ర శ్రీనివాస్ భీమర లక్ష్మణ్ శ్యమకూర మోహన్ రెడ్డి విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ గొల్లపెల్లి సదా చారి కాసాని సతీష్ బరిగేలా మోహన్ నడిగొట్టు కిరణ్ అరిగేలా రాజయ్య రాజేందర్ సిద్దెంకి అనిల్ ఎన్నం సంతోష్ పెసరి హరీష్ తులైల వెంకటేష్ స్యమకూర శేఖర్ రెడ్డి దొంత కర్ణకర్ పెండ్యాల రాజేందర్ కయ్యం రజనీకాంత్ నరేందర్ రెడ్డి మాచమల్ల బుజ్జన్న బొయిని సందీప్ గట్టు అజయ్ పైసా అనిల్ పైసా రాజశేఖర్ జూపాక రాకేష్ బోయిని చరణ్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



**ధర్మారం, జులై 12 ( తెలంగాణ వాణి )**
ధర్మారం మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ కి చెందిన ఇద్దరు విద్యార్థులు టి.సుహాని యు 12 విభాగంలో 5 మీటర్స్ అప్రోచ్ లాంగ్ జంప్ లో మరియు సునైన యు8 విభాగంలో స్టాండింగ్ లాంగ్ జంప్ లో జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి ఈనెల 12వ తేదీ నుండి హైదరాబాద్ లోని గార్డియమ్ ఇంటర్నేషనల్ స్కూల్, లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## మల్లాపూర్ గురుకుల నూతన పేరెంట్స్ కమిటీ ఏకగ్రీవం



**ధర్మారం, జూలై 12( తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ గురుకుల పాఠశాల కళాశాలలో నూతన పేరెంట్స్ కమిటీని శనివారం ప్రిన్సిపల్ అరుణ ఆధ్వర్యంలో తల్లితండ్రుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా గంధం మంగ, వైస్ చైర్మన్ గా చిట్యాల మౌనిక, జనరల్ సెక్రటరీగా ముత్తూర్ల వెన్నెల, జాయింట్ సెక్రటరీగా దోమకొండ శ్రీలత, సెక్రటరీగా కాంపల్లి అరుణ, మేదరి సమత, ట్రెజరర్ డి లహరి, సలహాదారుగా సుంచు స్వప్న, కార్యవర్గ సభ్యులుగా కుంటాల నరసయ్య, నల్లాల అనసూర్య, జె నారాయణ, కె లచ్చయ్య, ఎం లతా, డి అంజన్న, జి సత్యనారాయణ, సిహెచ్ జైపాల్ రెడ్డి, పానుగంటి కిషన్, దాసరి స్వామి, ఎస్ కిరణ్, ఎం వెంకటస్వామి, బి మౌనికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సుంచు మల్లేశం, మాజీ పేరెంట్స్ కమిటీ నాయకులు వడ్కాపురం రవి, కాంపల్లి తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ కు ఎన్నుమరేషన్ పత్రాలను సమర్పించిన మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్



**నాగిరెడ్డిపేట మండలం జులై 11:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం లోని ధర్మారెడ్డి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ శనివారం రోజున బిఎల్ఓ కు ఇన్యుమరేషన్ పత్రాన్ని సమర్పించుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ.... మన ఓటు మన భవిష్యత్తు మన ఓటు మన బాధ్యత అని తెలిపారు . ప్రతి ఒక్కరు తమ ఎన్యుమరేషన్ పత్రాన్ని ఎలాంటి తప్పిదాలు చేయకుండా పత్రాన్ని నింపి బిఎల్ఓ కు అందించాలని తెలిపారు . ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఓటర్ల జాబితా సవరణ కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయం అన్నారు. ఎస్ ఐ ఆర్ ముఖ్య ఉద్దేశం నకిలీ ఓట్లను అలాగే మరణించిన వారి ఓట్లను తొలగించడానికి మంచి ప్రక్రియ అన్నారు . బిఎల్వోలు సమర్పించిన ఎనిమరేషన్ పత్రాలను ఆన్లైన్లో కూడా ఎలాంటి తప్పిదాలు లేకుండా నమోదు చేయాలని కోరారు . ధర్మారెడ్డి గ్రామంలో నేటికీ 60 శాతం ఎన్ని మరేసన్ పత్రాలు నమోదు చేశారని వివరించారు . ఇట్టి కార్యక్రమంలో బిఎల్ఓ గంగాధర్ ప్రదీప్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నారాయణ సాయిబాబా పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### టేకులపల్లి ఎస్ఐ తిరుపతి

**టేకులపల్లి, జూలై 11 (తెలంగాణ వాణి)**



నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి హెచ్చరిం చారు.శనివారం మండల పరిధిలోని తడకేలపూడి ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు నిర్వహించిన ముమ్మర వాహన తనిఖీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ను పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం...లక్ష్మీదేవిపల్లి మండలం రాందాస్ తండాకు చెందిన నూనావత్ రమేష్(37)అనే వ్యక్తి తన నెంబర్(టిఎస్ 28 టి1656)గల ట్రాక్టర్లో శంభునిగూడెం ముర్రేడు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను లోడ్ చేసుకుని ఇల్లందుకు తరలిస్తున్నాడు.తడకేలపూడి ఎక్స్ రోడ్డు వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులకు ఈ ట్రాక్టర్ దొరికిపోయింది.ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో వెంటనే సదరు ఇసుక ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమ ఇసుక రవాణా,ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా మరియు తనిఖీలు ఉంటాయని స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## బస్టాండ్ కి వెళ్లడానికి ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

**శంకరపట్నం, జూలై 11 (తెలంగాణ వాణి)**



ఈ మార్గంలో గత రెండు సంవత్సరాలకు పై నుండి నాలుగు వరుసల రహదారి నిర్మాణం జరుగుతున్నది. నిత్యం ఇదే మార్గంలో నడిచే బస్సులే మార్గంపై అవగాహన లేక దారితప్పి గమ్యం దాటిం చి అర్ధాంతరంగా నడిరోడ్డుపై ప్రయాణికులను దింపేసి ఆగం చేసింది.కేశవపట్నం బస్టాండు కి తీసుకున్న టికెట్లు వేరే మార్గం గుండా గమ్యం దాటి గా ఆర్టీసీ చెకింగ్ స్క్వాడ్ ఎదురై తనిఖీలు నిర్వహిస్తే మా పరిస్థితి ఏమిటని,ఇదే ఘటన రాత్రి వేళలో కనుక జరిగితే ఇంకా పరిస్థితి ఏమిట ని సిబ్బందిని నిలదీస్తున్నారు. ఇది మా తప్పుగా భావిస్తారా సిబ్బంది తప్పుగా పరిగణిస్తా రా అని ప్రశ్నించారు.బస్సు లోని ప్రయాణికులఆవేదనను కూడా వినకుండా నిర్లక్ష్యపు సమాధా నంతో బస్సు వెళ్ళిపోయింది.నడిరోడ్డుపై దిగిన ప్రయాణికులు రాంగ్ రూట్లో వాహనాలకు ఎదురు నడిచి వెళుతూ కేశవపట్నం బస్టాండ్ చేరుకోవడానికి నానా ఇబ్బందులు తంటాలు పడడమే కాకుండా సమయం వృధా అవుతుందని,అదన పు ఖర్చు జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మహిళలు, చిన్నపిల్లలు తల్లులు నానా ఇబ్బంది పడాల్సి వస్తుందని పేర్కొన్నారు.

## పర్యావరణ రక్షణకు మొక్కలు పెంచి సంరక్షించుకుందాం



**శంకరపట్నం:జూలై 11 (తెలంగాణ వాణి)**
హరిత హారంలో భాగంగా మొలం గూర్ ప్రభుత్వ ఉన్నత పాఠ శాల మైదానంలో విద్యా ర్థులు ఉపాధ్యాయ బృందం సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా పర్యావరణాన్ని పరిరక్షించుకొని స్వచ్ఛమైన గాలిని తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ జీవితంలో జరుపుకునే పుట్టిన రోజు వేడుకలు ముఖ్యమైన వ్యక్తులను కలిసే సందర్భాలలోనూ,మరికొన్ని ప్రత్యేక సందర్భాలలో మొక్క లను నాటాలని,ముఖ్యమైన వ్యక్తులను కలిసినప్పుడు మొక్కలను బహుమతిగా ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏర్పడిన వర్షభావానికి,ఎల్లినో పరిస్థితి కి తగిన చెట్లు లేకపోవడం, ఉన్న వృక్షాలను నరికి వేయడ మే కారణమని పేర్కొన్నారు. వృక్ష సంపదలను ఎంత పెంచితే అంతా సురక్షిత పర్యావరణం ఏర్పడుతుంద ని,మానవ మనుగడకుదోహద పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయ బృందము సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రదాత కొంక నర్సయ్యకు ఘన నివాళి



**వీణవంక, జూలై 11 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన నేత్రదాత కొంక నర్సయ్య సంస్మరణ సభను శనివారం వారి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నేత్ర, అవయవ, శరీరదానాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నేత్రదాత కొంక నర్సయ్య కుటుంబ సభ్యులను జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరూ నేత్ర, అవయవ దానానికి ముందుకు వచ్చి మరెందరికో వెలుగునివ్వాలని సదాశయ ఫౌండేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఆకుల రాజేందర్, మేరుగు సారంగం, ఆలయ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ గాదె గుణసాగర్, కొంక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నేత్రదాత కొంక నర్సయ్య కు ఘనంగా నివాళు లర్పించారు.

## వివేకవర్ధని కళాశాలలో వనమహోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, జూలై 11 (తెలంగాణ వాణి):**
లక్ష్మీదేవిపల్లిలోని వివేకవర్ధని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, బోటనీ విభాగం ఆధ్వర్యంలో శనివారం వనమహో త్సవం నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఎం.వి. చౌదరి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షిం చాలని, పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో అవసరమని అన్నారు. మొక్కలు స్వచ్ఛమైన గాలిని అందించడంతో పాటు ఔషధ





విలువలు కూడా కలిగి ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానోదయ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ప్రణవ్ కృష్ణ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. సతీష్ డీన్ సాయి క్రిష్ణా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఏ.మల్లేష్ అకడమిక్ డైరెక్టర్ కిరణ్, బాటనీ అధ్యాపక బృందం శ్రీధర్ , సుధకర్, సతీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్స్ టిప్పర్ పట్టివేత

### డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ



**డిండి జులై 11( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని గోన బోయినపల్లి గ్రామంలో రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టరు లను గోనబోయినపల్లి గ్రామం లో పట్టుకొని వారిపై కేసు నమోదు చేయబడినది. కందుకూరు వాగు నుండి చెక్ డ్యాం పెరుతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకా రావాన చేస్తున్న టిప్పర్ ను పట్టుకొని కేసు నమోదు చేయబడినది మండల ప్రజలు ఇసుక తప్పని సరిగా ప్రభుత్వము ఎర్పాటు చేసిన మన ఇసుక వాహనం అప్ లో మాత్రమే బుక్ చేసుకుని తక్కువ ధరకు మాత్రమే ఇసుక పొందాలని లేకుంటే ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసులు చేస్తామని ఎస్సై సిహెచ్ బాలకృష్ణ తెలిపారు.

## రైతన్నకు అండగా రైతు భరోసా...

- 1.78 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా
- రైతు భరోసా నిధులను ఇతర బకాయిలకు సర్దుబాటు చేయొద్దు
- బ్యాంకులకు కలెక్టర్ అంకిత్ ఆదేశం



**కొత్తగూడెం, జూలై 11 (తెలంగాణ వాణి)**
వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంతో పాటు రైతులకు సాగు పెట్టుబడికి అవసరమైన ఆర్థిక తోడ్పాటును సకాలంలో అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద జిల్లాలో అర్హులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సాగు పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం విడతల వారీగా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 1,78,828 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.318.42 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేయడం ద్వారా పంపిణీ ప్రక్రియను పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు వ్యవసాయ, రెవెన్యూ, బ్యాంకింగ్ శాఖల సమన్వయంతో పారదర్శకంగా, వేగవంతంగా నిధుల పంపిణీ నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు భరోసా, రైతు బీమా, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, సాగునీటి సౌకర్యాల కల్పన తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు సాగు పెట్టుబడిపై ఆర్థిక భరోసా కల్పించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో జమయ్యే నిధులను బ్యాంకులు ఎట్టి పరిస్థితుల్లోనూ రుణ బకాయిలు, సేవా ఛార్జీలు లేదా ఇతర బకాయిల పేరుతో నిలుపుదల చేయడం, డెబిట్ చేయడం లేదా సర్దుబాటు చేయరాదని జిల్లా కలెక్టర్ అంకిత్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతుల సాగు పెట్టుబడి కోసం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పూర్తి మొత్తంలో రైతుల వినియోగానికి అందుబాటులో ఉండేలా అన్ని బ్యాంకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు భరోసా నిధులపై ఎలాంటి అనధికారిక కోతలు విధించకుండా ప్రభుత్వం జమ చేసిన మొత్తాన్ని రైతులకు పూర్తిగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

## ఆటో కార్మికుల జనరల్ బాడీని జయప్రదం చేయండి : ప్రసాద్



**టేకులపల్లి, జూలై 11 (తెలంగాణ వాణి)**
తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) బద్దు తండా,నంద్యాతండా, మద్దిరాల తండా,కుంటల్ల,తుమ్మల చలక గ్రామాల పరిధిలోని ఆటో కార్మికులతో ఆదివారం జనరల్ బాడీ నిర్వహిస్తున్నట్లు డి.ప్రసాద్ తెలిపారు.ఈ జనరల్ బాడికి ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పిలుపునిచ్చారు.శనివారం టేకులపల్లి లో బానోత్ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఆటో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ జీవనోపాధి లేని యువకులు ఆటో కార్మికులుగా తమ జీవనాన్ని కొనసాగిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఆటో మోటార్ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివారం జరిగే ఆటో కార్మికుల జనరల్ బాడీకి తెలంగాణ ప్రజాశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు అధ్యక్షులు ఎండి రాశుద్దిన్ ముఖ్య వక్తలుగా హాజరు అయినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోహన్,రమేష్,తరుణ్, నరేష్,కుమార్,గోపాల్,పుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలతో వెట్టి చాకిరీ చేయించడం సరికాదు: ఏఐటీయూసీ

**భద్రాచలం, జూలై 11 (తెలంగాణ వాణి):**
అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై అదనపు పనుల భారం మోపి వెట్టి చాకిరీ చేయించడం దారుణమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్ విమర్శించారు. శనివారం భద్రాచలంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అంగన్వాడీలను బీఎల్ఓ విధుల నుంచి వెంటనే మినహాయించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నెలకు రూ.18 వేల వేతనం అమలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఒగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రకటించిన ఆయన, ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, అంగన్వాడీ



టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు గోనె మనణి పాల్గొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవి కుమార్, వేల్పుల మల్లికార్జున్, మండల రాజు, రత్నకుమారి చిన్నారి, కంభం మెట్టు శ్రీనివాస్ మా రెడ్డి శివాజీ ఎస్వీఎస్ నాయుడు మీసాల భాస్కరరావు భద్రాద్రి వెంకటేశ్వరరావు మహేష్,గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో కూడా పర్మనెంట్ రెసిడెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలి..

**రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి**



**కొత్తగూడెం, జూలై 11 (తెలంగాణ వాణి)**
తెలంగాణ లో ఎస్ఐఅర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రీవిజన్ జరుగుతున్న నేపథ్యంలో నిరు పేద, మధ్యతర్గతి వర్గాల్లో 2002 లిస్ట్ లో తమ, తమ బంధువుల పేర్లు లేనివాళ్లు ముఖ్యంగా ముస్లింలు, దళితులు ఇబ్బంది పడుతున్నారని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి తెలిపారు. అయితే భారత ఎన్నికల సంఘం కోరిన 12 రకాల పత్రాల్లో పిఆర్సి ఒకటని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ విషయంపై వినతి పత్రాన్ని సమర్పించారని నయీమ్ ఖురేషి వివరించారు. కర్ణాటక ప్రభుత్వం ఎస్ఐఆర్ ని దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కుని కోల్పోకూడదని పర్మనెంట్ రెసిడెంట్ సర్టిఫికేట్ జారీ చేస్తున్నారని ఇదే తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పి ఆర్ సి జారీ చేయాలని నయీమ్ ఖురేషి తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# చెన్నైలో బిగ్‌బాష్ తొలి విదేశీ మ్యాచ్







**చెన్నై, జులై 10:** ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఆదరణ పొందిన లీగ్‌లలో ఒకటైన ఆస్ట్రేలియా బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో తొలిసారిగా విదేశీ గడ్డపై అధికారిక మ్యాచ్‌ను నిర్వహించనుంది. బిగ్‌బాష్ లీగ్ 2026-27 సీజన్‌కు సంబంధించిన ప్రారంభ మ్యాచ్‌ను తమిళనాడు రాజధాని చెన్నైలో నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మెల్‌బోర్న్‌లో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించిన వివరాల ప్రకారం డిసెంబర్ 12న చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో ఈ చారిత్రాత్మక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టు, పెర్త్ స్కార్చర్స్‌తో తలపడనుంది. ఈ పోరులో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ హోం జట్టుగా బరిలోకి దిగనుండటం విశేషం. విదేశీ దేశీయ క్రికెట్ లీగ్‌కు చెందిన అధికారిక మ్యాచ్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడం మరో ప్రత్యేకతగా నిలిచింది. ఈ మ్యాచ్ విజయవంతంగా నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా పూర్తి సహకారం అందించనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ భారత్, ఆస్ట్రేలియా మధ్య క్రీడా సంబంధాలను మరింత బలోపేతం చేసే చారిత్రాత్మక అడుగుగా ఈ మ్యాచ్‌ను అభివర్ణించారు. చెన్నైలో జరిగే ఈ ప్రత్యేక పోరులో గెలుపోటముల కంటే ఆట స్ఫూర్తి, ఇరు దేశాల స్నేహబంధమే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. బిగ్‌బాష్ లీగ్‌ను భారత క్రికెట్ అభిమానులకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మ్యాచ్‌తో పాటు చెన్నైలో సాంస్కృతిక, చలనచిత్ర ఉత్సవాలను కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా రెండు దేశాల మధ్య పర్యాటకం, వ్యాపారం, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆస్ట్రేలియాలో ఐపీఎల్‌కు బాటలు





**మెల్‌బోర్న్, జులై 10 :** భారత్-ఆస్ట్రేలియా క్రికెట్ సంబంధాలు మరో కీలక మైలురాయిని చేరుకోనున్నాయి. ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ టీ20 టోర్నీ బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో తొలిసారిగా ఆ దేశం వెలుపల మ్యాచ్ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 12న చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం (చేపాక్) స్టేడియంలో మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మధ్య ప్రారంభ మ్యాచ్ జరగనుంది. ఈ చారిత్రాత్మక ప్రకటనను మెల్‌బోర్న్ క్రికెట్ మైదానంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సంయుక్తంగా వెల్లడించారు. రెండు దేశాల మధ్య దౌత్య, క్రీడా సంబంధాలను మరింత బలోపేతం చేసే కార్యక్రమాల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. అయితే ఈ సహకారం బిగ్‌బాష్ లీగ్‌తో మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను కూడా భవిష్యత్తులో ఆస్ట్రేలియాలో నిర్వహించే అవకాశాలపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా మీడియా కథనాల ప్రకారం, చెన్నైలో బిగ్‌బాష్ ప్రారంభ మ్యాచ్‌ను ప్రతి ఏడాది నిర్వహించేలా ఒప్పందం చేసుకునేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. దీనికి ప్రతిగా ఆస్ట్రేలియాలో ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించాలని క్రికెట్ ఆస్ట్రేలియా భారత క్రికెట్ నియంత్రణ మండలికి ప్రతిపాదించింది. ప్రస్తుతం ఇరు దేశాల క్రికెట్ బోర్డుల మధ్య ఈ అంశంపై అంతర్గత చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ప్రతిపాదనకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆమోదం తెలిపితే, భవిష్యత్తులో మెల్‌బోర్న్, సిడ్నీ వంటి నగరాల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం ఏర్పడనుంది. దీంతో ఆస్ట్రేలియాలో నివసిస్తున్న భారత అభిమానులు తమ అభిమాన జట్ల మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం దక్కనుంది.క్రీడా విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ నిర్ణయం అమల్లోకి వస్తే రెండు దేశాల మధ్య క్రికెట్ సహకారం మరింత బలపడటంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా టీ20 క్రికెట్‌కు కొత్త దిశను చూపించే పరిణామంగా నిలిచే అవకాశం ఉంది.



## లార్డ్స్‌లో భారత మహిళలకు
# చారిత్రక టెస్టు

**లండన్, జులై 10:** టీ20 ప్రపంచకప్‌లో నిరాశాజనక ప్రదర్శనతో గ్రూప్ దశలోనే నిష్క్రమించిన భారత మహిళల క్రికెట్ జట్టు మరో కీలక సవాల్‌కు సిద్ధమైంది. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్ మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో శుక్రవారం భారత జట్టు బరిలోకి దిగింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు ముందుగా ఫీల్డింగ్ ఎంచుకోవడంతో భారత మహిళలు తొలుత బ్యాటింగ్ ప్రారంభించారు. లార్డ్స్ మైదానంలో భారత మహిళల జట్టు టెస్టు మ్యాచ్ ఆడటం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మక వేదికగా గుర్తింపు పొందిన ఈ మైదానంలో తొలి టెస్టు ఆడుతూ భారత మహిళలు చారిత్రక ఘట్టాన్ని నమోదు చేశారు. ఈ మ్యాచ్ ద్వారా ఇరు జట్లు విజయంతో సిరీస్‌ను ముగించాలనే లక్ష్యంతో బరిలోకి దిగాయి. భారత్ తరఫున టీ20 ప్రపంచ నంబర్-ఒకటి బౌలర్ శ్రీచరణి టెస్టు క్రికెట్‌లో అరంగేట్రం చేస్తుండగా, ఇంగ్లండ్ తరఫున క్యాప్సీ, మ్యాడీలు తొలి టెస్టు మ్యాచ్ ఆడుతున్నారు. ఈ అరంగేట్ర ఆటగాళ్ల ప్రదర్శనపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మహిళల టెస్టు మ్యాచ్‌లు నాలుగు రోజుల పాటు జరుగుతాయి. ఇంగ్లండ్ తుది జట్టు: నాట్ సీవర్ బ్రంట్ (కెప్టెన్), టామీ బీమౌంట్, మియా బౌచీర్, హీథర్ నైట్, క్యాప్సీ, అమీ జోన్స్ (వికెట్ కీపర్), మ్యాడీ, సోఫీ ఎకిల్‌స్టన్, ఇస్సీ వాంగ్, లారెన్ బెల్, లారెన్ ఫైలర్. భారత్ తుది జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, యాస్తికా భాటియా, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రాణా, సయాలీ, శ్రీచరణి, క్రాంతి గౌడ్.

# టీ20ల్లో శ్రేయస్ అరుదైన రికార్డు

## జట్టు విఫలమైనా 'సర్పంచ్ సాబ్' ఒంటరి పోరాటం!

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత జట్టు వరుసగా నిరాశపరుస్తున్నా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాత్రం తన బ్యాటింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. ఇప్పటికే మూడు మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన భారత్.. బ్రిస్టల్ వేదికగా జరిగిన నాలుగో టీ20లోనూ బ్యాటింగ్‌లో తడబడింది. అయితే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఒంటరి పోరాటంతో జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. టాప్ ఆర్డర్, మిడిల్ ఆర్డర్ వరుసగా విఫలమైన వేళ శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాట్ ఊపాడు. చివరి వరకు అజేయంగా నిలిచిన ఆయన 80 పరుగులు చేసి భారత్‌ను 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 158 పరుగుల వరకు తీసుకెళ్లాడు. శ్రేయస్ తర్వాత భారత బ్యాటర్లలో అత్యధిక స్కోరు కేవలం 22 పరుగులే కావడం ఆయన ఇన్నింగ్స్ ఎంత విలువైనదో చెప్పకనే చెబుతోంది. ఈ ఇన్నింగ్స్‌తో శ్రేయస్ అయ్యర్ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. భారత జట్టులో మిగతా ఏ బ్యాటర్ కూడా 25 పరుగులు దాటని మ్యాచ్‌ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్లు నమోదు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆయన మూడో స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్‌పై చేసిన అజేయ 80 పరుగులు ఈ ప్రత్యేక జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో తొలి స్థానంలో మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు. అమెరికాపై అజేయంగా 84 పరుగులు చేసిన ఆ మ్యాచ్‌లో మరో భారత బ్యాటర్ 25 పరుగులకు మించి చేయలేదు. రెండో స్థానంలో విరాట్ కోహ్లీ ఉన్నాడు. ఆస్ట్రేలియాపై ఆయన చేసిన అజేయ 82 పరుగుల ఇన్నింగ్స్ సమయంలో మిగతా బ్యాటర్లలో ఎవరూ 21 పరుగులు దాటలేదు. విశేషమేమిటంటే.. ఈ ప్రత్యేక జాబితాలో శ్రేయస్ అయ్యర్ పేరు ఒకసారి కాదు, మూడు సార్లు ఉంది. ఇంగ్లండ్‌పై చేసిన అజేయ 80 పరుగులతో పాటు, శ్రీలంకపై అజేయ 73 పరుగులు, మరోసారి ఇంగ్లండ్‌పైనే చేసిన 67 పరుగుల ఇన్నింగ్స్‌లు కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. జట్టు మొత్తం విఫలమైన సందర్భాల్లో కూడా బాధ్యత తీసుకుని ఒంటరిగా పోరాడే బ్యాటర్‌గా శ్రేయస్ తన విలువను మరోసారి నిరూపించాడు.



# పర్ఫామెన్స్‌కు విలువ లేదా?

## టీ20ల్లో టీమిండియా వరుస పరాజయాలు

### సిఫార్సుల ద్వారానే ఛాన్స్‌లు..

### టీమిండియా ఎంపికలపై విమర్శలు!

### ఐర్లాండ్‌పై రెండు, ఇంగ్లండ్‌పై మూడు టీ20ల్లో ఓటమి

**ముంబై:** టీమిండియా గత 5-6 టీ20ల్లో వరుస పరాజయాలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఐర్లాండ్‌పై రెండు, ఇంగ్లండ్‌పై మూడు టీ20ల్లో భారత్ ఓడిపోయింది. ఈ నేపథ్యంలో భారత జట్టు ఎంపికపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ సాగుతోంది. ముఖ్యంగా ఆటగాళ్ల ఎంపికలో ప్రతిభ కంటే వ్యక్తిగత అనుబంధాలు, లాబీయింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారంటూ అభిమానులు, నెటిజన్లు.. బీసీసీఐ, సెలెక్టర్లపై విమర్శలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఓ పోస్టు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వైరల్ పోస్టులో టీమిండియా ఆటగాళ్ల ఎంపికపై నెటిజన్స్ వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ మద్దతు కారణంగా అవకాశం దక్కిందని, 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అతని వయస్సు కారణంగా ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని నెటిజన్స్ పేర్కొన్నారు. ఇషాన్ కిషన్ మాత్రం దేశవాలీ క్రికెట్‌లో రాణించి తిరిగి భారత జట్టులోకి వచ్చిన ఏకైక ఆటగాడని అభిప్రాయపడ్డారు. శ్రేయస్ అయ్యర్ దేశవాలీ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చి జట్టులో చోటు సంపాదించాడని పేర్కొన్నారు. శివమ్ దూబేను స్పిన్ బౌలర్లపై భారీ షాట్లు ఆడగలడనే ఉద్దేశంతో ఎంపిక చేసినా.. స్పిన్ బౌలింగ్‌కే బలవుతున్నాడని విమర్శించారు. తిలక్ వర్మ ఎంపిక వెనుక రోహిత్ శర్మ మద్దతు, ముంబై లాబీ ప్రభావం ఉందని ఆరోపించారు. అక్షర్ పటేల్‌కు 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో ఆడిన కీలక ఇన్నింగ్స్, ఫీల్డింగ్ కారణంగా అవకాశాలు కొనసాగుతున్నాయని.. వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణాలకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మద్దతు కారణమని ఆ పోస్టులో నెటిజన్స్ పేర్కొన్నారు. భారత క్రికెట్‌లో ప్రస్తుతం ప్రదర్శన కంటే ఇతర అంశాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. రజత్ పాటీదార్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్ ప్రస్తుత టీ20 జట్టులోని చాలా మంది ఆటగాళ్ల కంటే మెరుగైన ప్రదర్శన చేయగలరని అభిప్రాయపడ్డారు. ఇషాన్, శ్రేయాస్ మాత్రమే అద్భుత ప్రదర్శనతో జట్టులో చోటు సంపాదించారని ఫాన్స్ పేర్కొంటున్నారు.

# లార్డ్స్‌లో తొలి టెస్టు

## స్మృతి మంధాన అరుదైన ఘనత



భారత మహిళా జట్టు ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో తొలిసారిగా టెస్టు మ్యాచ్ ఆడుతోంది. ఆతిథ్య ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఈ ఏకైక టెస్టులో.. టీమిండియా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన అరుదైన ఘనత సాధించింది. అంతర్జాతీయ కెరీర్‌లో అతి పిన్న వయసులో 300 మ్యాచ్‌లు ఆడిన బ్యాటర్‌గా నిలిచింది. ఈ క్రమంలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన భారత మహిళల జాబితాలో స్మృతి మూడో స్థానంలో ఉంది. 2013లో బంగ్లాదేశ్‌పై టీ20 మ్యాచ్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన స్మృతి.. ఇప్పటి వరకు అన్ని ఫార్మాట్లలో కలిపి 300 మ్యాచ్‌లు ఆడింది. ఈ జాబితాలో ప్రస్తుతం భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్(374) అగ్రస్థానంలో ఉండగా, భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్(333) రెండో స్థానంలో కొనసాగుతోంది. 29ఏళ్ల స్మృతి ఇప్పటివరకు తొమ్మిది టెస్టులు, 120 వన్డేలు, 171 టీ20 మ్యాచులు ఆడింది. మొత్తం 10వేలకుపైగా పరుగులు చేసింది. ఇందులో 17 సెంచరీలు, 74 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 67 బంతుల్లో 56 పరుగులు చేసి క్రీజులో కొనసాగుతోంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా.. లంచ్ బ్రేక్ సమయానికి 3 వికెట్లు కోల్పోయి 122 పరుగులు చేసింది. షెఫాలీ వర్మ(0), యాస్తికా భాటియా(12) నిరాశ పర్చారు. జెమీమా రోడ్రిగ్స్(35) పరుగులు చేసి ఔటైంది. కాగా స్మృతి మంధాన(56లి), హర్మన్ ప్రీత్ కౌర్(14లి) క్రీజులో కొనసాగుతున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్, లారెన్ ఫైలర్, ఇస్సీ వాంగ్ తలొక వికెట్ పడగొట్టారు.



# సుకుమారి వెనకున్న రహస్యం

తిరువీర్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం థియేట్రికల్ ట్రైలర్‌ని అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి లాంచ్ చేశారు. కథానాయిక దామినికి ఊరంతా భయపడుతుంటారు. అందుక్కారణం..ఆమెను ఎవరైనా తాకితే వారికి కరెంట్ షాక్ కొడుతుంది. ఈ రహస్యాన్ని దాచిపెట్టి ఆమెకు హీరోతో పెళ్లి చేస్తారు. ఆ తర్వాత అసలు విషయం తెలిసిన హీరో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు? వారి దాంపత్యం ఎలా సాగింది? అన్నదే ఈ చిత్ర కథాంశం. పల్లెటూరి నేపథ్యంలో ట్రైలర్ ఆద్యంతం వినోదం, భావోద్వేగాల కలబోతగా సాగింది. మురళీధర్ గౌడ్, విష్ణు ఓయి, ఝాన్సీ, ఆమని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భరత్ మంచిరాజు, దర్శకత్వం: భరత్ దర్శన్.

# మళ్లీ షురూ

'వారణాసి' షూటింగ్ పనులు మళ్లీ ఉపందుకున్నాయి. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'వారణాసి'. ప్రియాంకా చోప్రా పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌కు ఇటీవల చిన్న విరామం వచ్చింది. దీంతో కుటుంబంతో కలిసి విదేశాలకు విహార యాత్రకు వెళ్లారు మహేశ్‌బాబు. మరోవైపు తన గత చిత్రాలు (ఆర్ఆర్ఆర్, బాహుబలి, ఈగ, మర్యాద రామన్న) పారిస్‌లో ప్రదర్శితమైన నేపథ్యంలో అక్కడికి వెళ్లారు రాజమౌళి. తాజాగా ఈ ఇద్దరూ హైదరాబాద్ చేరకున్నారని సమాచారం. దీంతో 'వారణాసి' షూటింగ్ మళ్లీ షురూ అయ్యిందని తెలిసింది. ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే ప్రారంభం కానుందట. ఈ షెడ్యూల్‌లో మొదట మహేశ్‌బాబు పాల్గొనరని, ఈ నెల 16 తర్వాత పాల్గొంటారని సమాచారం. ఈ షెడ్యూల్‌లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ షూట్‌లో దాదాపు 3 వేల మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటారని భోగట్టా. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది.





# కనకరాజు వచ్చేది ఆరోజే!

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని ఆగస్ట్ 7న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇండియన్-కొరియన్ కల్చర్ కలబోతగా హారర్ కామెడీతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మాతలు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో వరుణ్‌తేజ్ ఓ చేతిలో కత్తి, మరో చేతిలో గ్రెనేడ్ పట్టుకొని రఫ్ అండ్ అల్ట్రాస్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. కొరియన్ గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ కథలో వరుణ్‌తేజ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: మేర్లపాక గాంధీ.



# ప్రమోషనల్ పోస్ట్‌కు పదిలక్షలు?

సినిమాల పరంగా విజయాలు తక్కువే అయినా అచ్చ తెలుగందం శ్రీలీల క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. అందుకు యూత్‌లో ఈ భామకున్న ఫాలోయింగ్‌ను కారణంగా చెప్పొచ్చు. చూడముచ్చటైన రూపలావణ్యం, చలాకీ నటనతో ఈ భామ కుర్రకారులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఈ సొగసరి సినిమాల కంటే సోషల్‌మీడియా ద్వారానే భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది. శ్రీలీల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 17 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఈ వేదికలో ఒక్క ప్రమోషనల్ పోస్ట్‌కు ఆమె 5 నుంచి 10 లక్షల వరకు ఛార్జ్ చేస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా నెలరోజుల్లో దాదాపు 50 లక్షల వరకు ఈ భామ ఆర్జిస్తున్నదని ఇండస్ట్రీ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది. సోషల్‌మీడియాలో బ్రాండ్ కొలాబరేషన్స్ ద్వారా పెద్ద మొత్తంలో ఆర్జిస్తున్న కథానాయికల్లో శ్రీలీల ఒకరని చెబుతున్నారు. మరి ఈ వార్తల్లో నిజమెంతో తెలియదు కానీ.. ట్రేడ్ వర్గాల్లో మాత్రం బాగా ప్రచారమవుతున్నది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com